## జేఎన్‌టీయూ, జర్మనీ వర్సిటీల ఎంవోయూ

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూ, జర్మనీలోని రూట్లింగెన్ యూనివర్సిటీల మధ్య గురువారం పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. మొత్తం ఐదున్నరేండ్ల అంతర్జాతీయ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్(ఐఐబీఎంపీ)పై ఈ రెండు యూనివర్సిటీ అధికారులు అన్‌లైన్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. భారత విద్యార్థుల విద్యా పురోగతి, జర్మన్ భాషా నైపుణ్యాలను పలువురు ప్రొఫెసర్లు అభినందించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో అంతర్జాతీయ స్థాయి ఉపాధియే లక్ష్యంగా ఈ కోర్సును రూపొందించామని, విద్యాపరమైన క్రమశిక్షణతో ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మార్చిలో జర్మన్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించనున్నట్టు తెలిపారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్



జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 26 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ రాములు నాయక్ అన్నారు. గురువారం జేఎన్‌టీయూహెచ్ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో వర్సిటీలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సబావత్ రాములు నాయక్, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి సంత్ శ్రీ సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనులను ఏకతాటిపైకి తెచ్చి తండాలలో మూఢనమ్మకాలు, మద్యపానాన్ని నిషేధించడానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. బంజారా గిరిజనులు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని విద్యను నేర్చుకోవాలని ప్రబోధించారన్నారు. ఇలాంటి మహనీయుడి ఆశయాలకనుగుణంగా సన్మార్గంలో ప్రజలంతా నడవాలని సూచించారు. నెహ్రూనాయక్, సబావత్ దశరథ్, అడ్మిషన్స్ డైరెక్టర్ బాలునాయక్, లైబ్రేరియన్ రూప్‌సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, యూసీఎంటీ ప్రిన్సిపాల బలరామ్‌నాయన్, నరసింహ, సైదానాయక్, సమ్ములాల్‌నాయక్, రాములురాథోడ్, క్రాంతికిరణ్ పాల్గొన్నారు.

## సేవాలాల్ బోధనలు స్ఫూర్తిదాయకం

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్



మాట్లాడుతున్న రాములు నాయక్

బాలానగర్: సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. గురువారం జేఎన్‌టీయూహెచ్‌లో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య అత్యంత శక్తి వంతమైనదని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక విలువలు, భాష, సంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. అనంతరం జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ ప్రదర్శించిన ఐక్యత, నైతిక బాధ్యత విలువలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బాలునాయక్, లైబ్రేరియన్ రూప్‌సింగ్ నాయక్, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, ప్రొఫెసర్లు ఎల్. సైదానాయక్, సమ్ములాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో ఘనంగా సేవాలాల్ జయంతి

- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వర్సిటీ ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ, ఆరోగ్య సంక్షేమ కమిషన్ సభ్యుడు రాములునాయక్, యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ బోధనలు, సామాజిక సేవకు స్ఫూర్తిదాయక నాయకత్వానికి ఉపకరిస్తాయన్నారు. జీవితంలో మార్పునకు విద్యనే అత్యంత శక్తివంతమైనదని, వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు తమ అధ్యయనాలను అంకితభావంతో పూర్తిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వారి భాషను, సంప్రదాయాన్ని సాంస్కృతిక విలువలను పరిరక్షించడానికి కృషి చేయాలన్నారు. సంత్ సేవాలాల్ చూపిన బాటలోనే.. సామాజిక సామరస్యం, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. సేవాలాల్ జయంతి వేడుకల్లో బంజారా సేవా సంఘ్ నాయకులు మలోతు నెహ్రూనాయక్, దశరథ్, జేఎన్‌టీయూ అధికారులు నరసింహారెడ్డి, బలరాం నాయక్, నరసింహ, సైదానాయక్, సమ్ములాల్, ఎస్సీ, ఎస్టీ సెల్ సమన్వయ కర్త క్రాంతికిరణ్, గాయకుడు రాములురాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐబీఎంపీపై ఆన్‌లైన్ సమీక్ష

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ-జర్మనీ విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ బ్యాచ్‌లర్ అండ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌పై (ఐఐబీఎంపీ) గురువారం ఆన్‌లైన్ సమీక్ష జరిగింది. కోర్సు పురోగతి, జర్మన్ భాషా నైపుణ్యం తదితరాలపై విద్యార్థులతో జర్మనీ రూట్లింగెన్ యూనివర్సిటీ డీన్ మాట్లాడారు. వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షిప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి



సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాములు నాయక్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రప్రభ) : జేఎన్‌టీయూహెచ్‌లోని ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, వ్యవసాయ ఆరోగ్య సంక్షేమ కమిషన్ సభ్యుడు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సబావత్ రాములు నాయక్ ముఖ్య అతిథిగా, జెఎన్‌టీయూహెచ్ వైస్-చాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్‌రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు, సామాజికసేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా బహుమతుల పంపిణీ నిర్వహించారు. చివరగా ఎస్సీ/ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి. క్రాంతి కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

## సంత్ సేవాలాల్ జయంతి



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు వర్సిటీ ఆవరణలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ బి. బాలునాయక్, బలరాంనాయక్, డాక్టర్ ఎన్. రూప్‌సింగ్‌నాయక్, సైదానాయక్, సమ్ములాల్, ఎస్సీ, ఎస్టీ సెల్ సమన్వయకర్త బి. క్రాంతికుమార్ పాల్గొన్నారు.